# వాస్తవం
డెయిలీ. కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
ఆదివారం 9.08.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## వందేమాతరం బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** వందేమాతరం గేయానికి చట్టపరంగా రక్షణలు కల్పిస్తూ తీసుకొచ్చిన సవరణలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. జాతీయ గౌరవాలకు అవ మాన నిరోధక చట్టం-1971 ప్రకారం ఇంతవరకు జాతీయ గీతమైన జనగణమనకు చట్టపరమైన రక్షణ ఉంది. ఆ చట్టానికి సవరణలు చేస్తూ అలాంటి రక్షణను వందేమా తరం గీతానికి కూడా కేంద్ర ప్రభుత్వం వర్తింపజేసింది. ఈ చట్టం ప్రకారం.. జాతీయ గీతంతో పాటు వందేమాతరాన్ని కూడా అధికారిక కార్యక్రమాల్లో ఆలపించాల్సి ఉంటుంది.

# డిజిటల్ పేమెంట్స్‌పై దొడ్డిదారి బాదుడే

- చార్జీలు విధించేలా లోక్‌సభలో బిల్లుకు ఆమోద ముద్ర
- ఫ్రీ లావాదేవీలను ఎత్తేయడంపై దేశవ్యాప్తంగా నిరసన
- కస్టమర్లపై భారం పడబోదంటూ తాజాగా కేంద్రం ప్రకటన
- వ్యాపారులపై మాత్రం కొంత చార్జీ అంటూ వివరణ
- వ్యాపారులు తమ నుంచే వసూలు చేస్తారంటున్న జనం
- యూపీఐ పేమెంట్లపై అదనపు భారం లేదు : ఫోన్‌పే

**జీరో ఎండీఆర్ పాలసీ రద్దు కాబోతున్న నేపథ్యంలో.. కస్టమర్ పేమెంట్‌ను ప్రాసెస్ చేసినందుకు బ్యాంకులు, పీఎస్పీలు వ్యాపారుల దగ్గర ఇకపై చార్జీలను వసూలు చేస్తాయి. దీనివల్ల వ్యాపారి ఖాతాలో రూ. 2 వేల కంటే తక్కువ జమవుతుంది. దీంతో తాను నష్ట పోయే సదరు చార్జీ మొత్తాన్ని వ్యాపారులు.. కస్టమర్ దగ్గరే వసూలు చేసే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.**




7లో..

**తొలుత డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహిస్తూ యావత్తూ ప్రజానీకానికి అలవాటు చేసిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు చార్జీల బాదుడుకు తెరతీసింది. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, భీమ్ తదితర యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను విధిస్తూ రూపొందించిన బిల్లుకు గురువారం లోక్‌సభ గుట్టుచప్పుడు కాకుండా ఆమోదం తెలిపింది. తద్వారా యూపీఐ పేమెంట్స్, రూపే డెబిట్ కార్డు పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేసుకొనే అధికారం బ్యాంకులకు, పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్లకు (పీఎస్పీ) ఇస్తూ కేంద్రం తలుపులు బార్లా తెరిచింది. అయితే, కేంద్రం నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమ య్యాయి. దీంతో నష్టనివారణ చర్యలకు దిగిన కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. వ్యక్తుల మధ్య జరిగే (పీ2పీ) యూపీఐ లావాదేవీలన్నీ యథావిధిగా ఉచితంగానే కొనసాగు తాయని తెలిపింది. అయితే, వ్యాపారులకు సంబంధించిన లావాదే వీలపైనే నామమాత్రపు ఎండీఆర్ ఉంటుందని తెలిపింది.**

## పాముకాటు విషానికి... 108 అంబులెన్స్‌లోనే విరుగుడు

### ఏపీ ప్రభుత్వం కీలక అడుగు

**అమరావతి, ఆగస్టు 8 :** అత్యవసర చికిత్సలో భాగంగా పాముకాటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా 108 అంబులెన్స్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షకాలంలోనూ, వ్యవసాయ పనుల సమయంలోనూ పాముకాటు ఘటనలు తరచుగా జరుగుతుంటాయి. బాధితులను సమయానికి ఆస్పత్రికి చేర్చడంలో జరిగే జాప్యంతో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగు వేసింది.అత్యవసర వైద్య సేవలందిస్తున్న ఈఎంటీల ద్వారానే నేరుగా పాముకాటు విరుగుడు మందును అందజేసేలా సరి కొత్త విధానానికి ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాముకాటు బాధితులకు తక్షణ వైద్య సాయం అందించి, వారి ప్రాణాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. కేవలం నిపుణులైన వైద్యుల సూచనల మేరకే, ఈఎంటీ సిబ్బంది ఈ ఏఎస్‌వీ ఇంజక్షన్‌ను బాధితులకు అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.బాధితులకు ఏకైక రక్షణగా నిలిచే యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్‌ను ఇకపై అత్యవసర వాహనాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతారు. వైద్యుల సలహాలు, సూచనలను పాటిస్తూ ఈఎంటీలు తక్షణమే స్పందించి ఈ ఇంజక్షన్‌ను ఇవ్వడం ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చు. ఆస్పత్రికి చేరేలోపు విషం



ఒంట్లో వ్యాపించకుండా సకాలంలో నివారించవచ్చు. పాము కాటు నుంచి గోల్డెన్ అవర్‌లోనే చికిత్స అందడం వల్ల మరణాల రేటు తగ్గుతుంది. ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, ప్రజలకు చేరువగా తీసుకురావడంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## ఉద్యోగం పోగానే అమెరికాను వీడాల్సిందే!

- 60 రోజుల గ్రేస్ పీరియడ్‌ను తొలగించే పనిలో ట్రంప్
- హెచ్-1బీ వీసాదారులపై అమెరికా అధ్యక్షుడి మరో బాంబు

**మెరికాలోని విదేశీ ఉద్యోగులపై మరో బాంబు వేసేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. హెచ్-1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారు..ఒకవేళ ఉద్యోగం కోల్పోతే మరో ఉద్యోగం వెతుక్కొనేందుకు ప్రస్తుతం 60 రోజుల సమయం (గ్రేస్ పీరియడ్) ఇస్తున్నారు. ఈ గ్రేస్ పీరియడ్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలి సింది.**



**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికాలోని విదేశీ ఉద్యోగులపై మరో బాంబు వేసేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. హెచ్-1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారు..ఒకవేళ ఉద్యోగం కోల్పోతే మరో ఉద్యోగం వెతుక్కొనేందుకు ప్రస్తుతం 60 రోజుల సమయం (గ్రేస్ పీరియడ్) ఇస్తున్నారు. ఈ గ్రేస్ పీరియడ్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ (ఓఎంబీ)కి హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం పంపినట్లు సమాచారం. ఒకవేళ గ్రేస్ పీరియడ్‌ను ప్రభుత్వం రద్దుచేస్తే హెచ్-1బీ వీసాదారులకు మరిన్ని కష్టాలు తప్పవు. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా ఫీజును ట్రంప్ ప్రభుత్వం ఏకంగా లక్ష డాలర్లకు పెంచింది. ఇప్పుడు గ్రేస్ పీరియడ్‌ను కూడా రద్దుచేస్తే ఉద్యోగం కోల్పోయిన వెంటనే ఈ వీసాదారులు వారి స్వదేశానికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో..విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థుల్లో దాదాపు 81 శాతం మంది తమ చదువు పూర్తి కాగానే స్వదే శానికి తిరిగి రావాలని భావిస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ సంస్థ సర్వేలో వెల్లడించారు.

## 2028 నాటికి భారత్‌లో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలు



**బెంగళూరు, ఆగస్టు 8:** 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని, ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు వచ్చే ఏడాది వేగవంతం కానున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బెంగళూరులో సర్లా ఏవియేషన్ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్-ఆఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి రద్దీగా ఉండే మహానగరాలకు కొత్త రవాణా మార్గాన్ని అందించగలవని అన్నారు. బెంగళూరులోనే కాకుండా, ముంబై, ఢిల్లీలలో కూడా వీటికి చాలా అవసరం ఉందని ఆయన చెప్పారు. 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8 :** సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలి



పారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామన్నారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### సంగారెడ్డిలో ప్రారంభించనున్న సీఎం

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేపట్టాలని ప్రభు త్వం నిర్ణయించింది. 79వ స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మధ్యా హ్నం 2 గంటలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ సమయం లోనే మిగిలిన 32 జిల్లా కేంద్రాల్లో కూడా పంపి ణీ కార్యక్రవ ూలు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిన ట్లు ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో వివరించింది. దీంతో అదనంగా 61.09 లక్షల మంది ఆహార భద్రత పరిధిలోకి వచ్చారు. కొత్తవి మంజూ రుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరగా, 3.42 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత లభించనుందని తెలిపింది. రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులకు ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచి, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం సిద్ధం చేసింది. జిల్లాల్లో వాటి పంపిణీకి ప్రణాళిక, సమన్వయం బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది.



# విఆర్ఆర్ రైస్ మిల్లుపై చర్యలేవి ?

**దండు వినోద్**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడకు చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం కుటుంబానికి సంబంధించిన విఆర్ఆర్ రైస్ మిల్లుపై చర్యలేవని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ప్రశ్నించారు. వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో దండు వినోద్ మాట్లాడుతూ....ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంలో అంతర్యం ఏంటి?1232.773మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ధ్యాన్యాన్ని మిల్లు యజమాని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది.అన్ని ఆధారాలతో అక్రమాలు బయటపెట్టిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.బీజేపీ నాయకుడనే కారణంతో చర్యలకు వెనకడుగువేస్తున్నారా?అధికారులకు, యజమానికి మధ్య ఉన్న అంతర్గత ఒప్పందం ఏంటి?ఇంత జరుగుతున్న, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గానీ, స్థానిక నాయకులు గానీ ఎందుకు స్పందించడం లేదు.ఇప్పటికైన అధికారులు స్పందించి సుమారు సీఎంఆర్ రైస్ కు సంబంధించిన సుమారు 4కోట్ల రూపాయలను మిల్లు యజమాని నుండి వసూలు చేయాలి.మిల్లు యజమానిపై చర్యలు తీసుకొని యెడల తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.రైస్ మిల్లుపై, యజమానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే త్వరలో నిరాహార దీక్ష కూడా చేపడతాం. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రైతుల రక్తాన్ని తాగుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైస్ మిల్లులలో జరుగుతున్న అవకతవకలపై ఉద్యమిస్తాం, రైతుల పక్షాన నిలబడి కొట్లాడుతాం.ఆరుగాలం శ్రమించి, బుక్కెడు బువ్వను అందిస్తున్న అండగా రైతన్నకు అండగా నిలుస్తాం.అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాడుతామని వెల్లడించారు.



# మద్నూర్‌లో ఆబ్కారీ శాఖ స్పెషల్ డ్రైవ్

**కల్లు దుకాణాలు, దాబాలు, రైస్ గోదాముల్లో విస్తృత తనిఖీలు**



**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని అక్రమ మద్యం విక్రయాలు, మాదకద్రవ్యాల రవాణా, ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి అక్రమంగా మద్యం తరలింపునకు అడ్డుకట్ట వేసేందుకు ఆబ్కారీ శాఖ అధికారులు మద్నూర్ మండల వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆబ్కారీ శాఖ జిల్లా అధికారి (ఈఎస్) ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మద్నూర్ ఆబ్కారీ ఎస్.ఐ నాగేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కల్లు దుకాణాలు, దాబా హోటళ్లు, రైస్ మిల్లుల గోదాముల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. కల్లు దుకాణాల్లో కల్లు నమూనాలను (శాంపిళ్లు) సేకరించి పరీక్షల కోసం పంపి నట్లు ఆయన వెల్లడించారు. దాబా హోటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నారా అనే అంశంపై ఆరా తీశారు. అలాగే రైస్ మిల్లుల గోదాములను తనిఖీ చేసి మాదకద్రవ్యాలకు సంబంధించిన వస్తువులు లేదా ఇతర అనుమానాస్పద పదార్థాలు నిల్వ చేశారా అనే విషయాన్ని పరిశీలించినట్లు తెలిపారు.మహారాష్ట్ర--తెలంగాణ సరిహద్దులోని ఆబ్కారీ చెక్‌పోస్ట్ వద్ద ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అక్రమ మద్యం, మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని నాగేష్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆబ్కారీ సిబ్బంది దేవిసింగ్, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

# బిట్స్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు బోనాల వేడుకలు

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**

**- సంస్థ చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి**

**వాస్తవం : భూపాలపల్లి**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను బిట్స్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలాజీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు బోనాల వేడుకల్లో సంస్థ చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న బోనాల పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వాటిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మార్గరీట మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బోనాల పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపు లభించడం గర్వకారణమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, పోతురాజులు, అమ్మవారి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జానపద పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి



**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శనివారం సందర్శించారు.ఎస్ఐ సుభాష్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐజిపి స్టేషన్లోని వివిధ రికార్డులు,స్టేషన్ నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ,పరిసరాల పరిశుభ్రత,కార్యాలయ నిర్వహణ,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం నూతన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక చర్యలు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి,అవసరమైన సూచనలు,ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావు,ఐపీఎస్,అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్,డీఎస్పీ నరేందర్ గౌడ్,సీఐలు వెంకట్ రాజ్,సందీప్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో దేవతా చిత్రపటాల ఫ్రేముల ఉత్థారణ పూజ

**ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ మల్లన్న స్వామి దేవాలయంలో 'ఉద్వాసన దివ్య కలెక్షన్ డ్రైవ్' కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ శైలజ నిర్వహించారు. పండుగల అనంతరం భక్తులు వినియోగించిన అలంకరణ సామగ్రి, పూజా సామగ్రి తదితరాలను సేకరించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి భావాలను గౌరవిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, పూజా మరియు అలంకరణ సామగ్రిని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఈ తరహా సేకరణ కార్యక్రమాలకు అందజేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు."మన విశ్వాసాన్ని గౌరవిద్దాం -మన పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.



# జనసేన పార్టీలో చేరిన యువకులు

**గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కమ్మరి శ్రీను**

**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు శ్రీధర్,శ్రీకాంత్,సాయి, నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీలో చేరారు.ఇందులో భాగంగా జనసేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కమ్మరి శ్రీను యువకులకు జనసేన కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఎక్కడైనా ప్రజా సమస్య ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని,సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని కార్యకర్తలకు కమ్మరి శ్రీను భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జైల్ భరోను జయప్రదం చేద్దాం

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు**

**వాస్తవం : సంగారెడ్డి**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరోను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డి పట్టణంలో స్థానిక సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో జాత ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆటో జాతను ప్రారంభిస్తూ మాట్లాడారు. నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల ద్వారా కార్మిక హక్కులను హరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేలా 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో పని గంటలను పెంచుకునేందుకు యాజమాన్యాలకు వెసులుబాటు కల్పిస్తోందన్నారు. సమ్మె హక్కును, కార్మిక సంఘాలగుర్తింపు, రిజిస్ట్రేషన్ను కష్టతరం చేస్తూ ఉద్యోగ భద్రతకు ముప్పు తెస్తోందని విమర్శించారు. 300 మంది లోపు కార్మికులు పనిచేసే సంస్థల్లో ముందస్తు నోటీసు లేకుండా ఉద్యోగుల తొలగింపునకు అవకాశం కల్పించే "హైర్ అండ్ ఫైర్' విధానాన్ని తీసుకొచ్చారని తెలిపారు. వేతనాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనలతో భవన నిర్మాణ, రవాణా, తదితర అసంఘటిత రంగకార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. లేబర్ కోట్లు అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మికులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హామీ చట్టాన్ని ఆవేదన బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సదానందం, నరసమ్మ, శ్రీనివాస్ పెంటయ్య, ముత్యాలు లక్ష్మణ్, సునీత, భాగ్యలక్ష్మి, లక్ష్మీ ప్రియ, శేఖర్, మహేందర్, లక్ష్మమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు



# చిలుకూరు గురుకులంలో పేరెంట్స్ కమిటీ ఎన్నిక



**అధ్యక్షుడిగా నక్క మాణిక్యం..**

**ఉపాధ్యక్షుడిగా ఎం. వెంకటేశ్వర్లు**

**వాస్తవం : చేవెళ్ల**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కమిటీ అధ్యక్షుడిగా నక్క మాణిక్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం, క్రమశిక్షణతో పాటు పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షు డిగా ఎం. వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడిగా జె. దిలీప్, కార్యదర్శిగా జె. శామయ్య, సంయుక్త కార్యదర్శిగా ఎస్. మహేష్, కోశాధికారిగా జి. శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే కార్యనిర్వాహక సభ్యులుగా బి. శ్రీనివాస్, ఐ. దిలీప్, స్వేత, కె. దత్తప్ప, ఎ. పాండు, ఎ. రాజేందర్, ఎం. వెంకటేష్, విజయ భాస్కర్, కె. వెంకన్న, ఎన్. స్వాతి, జి. గంగాధర్, సురేష్, ఐ. మండల్, సి. రాజు, అంజనేయుడు, శివ శంకర్ ఎన్నికయ్యారు.పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శౌరి రాజు మరియు పేరెంట్స్ కమిటీ మాజీ అ చైర్మన్ బేగరి రాజు వాళ్లు మాట్లాడుతూ చిలుకూరు కళాశాల పాఠశాలను ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని పేరెంట్స్ కమిటీని అభినందించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నక్క మాణిక్యం మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ గురుకుల పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తల్లిదండ్రులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# భాగస్వామ్య గ్రామీణ అంచనాపై రైతులకు అవగాహన



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు, గ్రామ ప్రజలకు క్షేత్ర స్థాయిలో సమస్యల గుర్తింపు, ఆదాయ వృద్ధి, కాలక్రమ విశ్లేషణ, గ్రామ వనరుల పటం ద్వారా క్షేత్ర స్థాయిలో ఉపయోగించే పరికరాల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొజ్జ మల్లేశం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ సాయి కుమార్,అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు అంచ మధు చందర్ రెడ్డి,మాదిరెడ్డి వీరా రెడ్డి,గంగారెడ్డి,నాతి రాజయ్య,శంకర్, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యోగా పోటీల్లో గిరిజన విద్యార్థిని ప్రతిభ



**వాస్తవం : చందుర్తి**

జాతీయ స్థాయి యోగ పోటీల్లో రెండు గోల్డ్, ఒక బ్రాంజ్ మెడల్స్‌తో చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెం దిన గిరిజన విద్యార్థిని భూక్య చైత్రహాసిని తెలంగాణ యోగా జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి రికార్డు విజయం సాధించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని చైత్రహసని అసాధారణ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎదిగారు.ఈ సందర్భంగా చైత్రహాసిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యోగా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, రాష్ట్రానికి పతకాలు తీసుకురావడం నాకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో యోగా విభాగంలో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తెస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. చైత్ర హాసిని సాధించిన ఈ గొప్ప విజయం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

### మధ్య మానేరు బ్రిడ్జి పక్కన

# గుర్తుతెలియని మృతదేహం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ - కరీంనగర్ వెళ్లే దారి పక్కన మిడ్ మానేరు కొదురుపాక బ్రిడ్జి పక్కన గుర్తుతెలియని మృతదేహంను శనివారం స్థానికులు గుర్తించారు.అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం వేములవాడ ఏరియా వైద్యశాలకు తరలించారు.

# దళితుల భూములు లాక్కోవాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

**మహా ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడుముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ**

**70 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూమిని ఎవరో వచ్చి గద్దాల తన్నుకుపోతుంటే చూస్తూ ఊరుకోం.**

**ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆపరేషన్ చేసుకుంటే వచ్చిన భూవి : బాధితులు**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల పరిధిలో బోరంపేట్ గ్రామ శివారు సర్వే నో 472 లో దళితుల భూములపై ప్రభుత్వ జులుం చేసి మాదిగల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తుందని బాధితులు బలగారి రాజయ్య ,బలగారి బలరాం, బలగారి బాశమ్మ, చింతకింది జీతారామ్, బలగారి మల్లేష్ ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగరావు మాదిగ మాట్లాడుతూ సుమారు 55 సంవత్స రాల క్రితం అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇద్దరు పిల్లలకు ఆపరేషన్ చేసుకుంటే అర్ధ ఎకరా, ఎకరా భూమి ఆశ చూపి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసుకుని అప్పటినుండి ఆ భూమిని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న దళితులను ఇప్పుడు స్థానిక రెవెన్యూ అధికారులు ఈ భూమి దిల్ సంస్థకు కేటాయించగా మీరు వెంటనే ఖాళీచేయాలని జే సి బి లతో పంట పొలాలను పాడు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు దళితుల భూములు వారికి పట్టాలు చేసి ఇవ్వాలని లేకపోతే అన్ని దళిత సంఘాలను ఏకం చేసి తహసిల్దార్ ఆఫీసు ను ముట్టడిస్తామని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగరావు మాదిగ హెచ్చరించారు.



# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన సినీ నటుడు అఖిల్ రాజ్



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని సినీ నటుడు అఖిల్ రాజ్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. శ్రీ భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొ క్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు అఖిల్ రాజ్‌కు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**వాస్తవం : తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ వీరుడు బందూక్ పండుగ సాయన్న జయంతి వేడుకలను ముదిరాజ్ కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ప్రజాస్వామ్యం కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. మాజీ జెడ్పీటీసీ కోడి మాట్లాడుతూ రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి అమరుడైన వీరుడు పండుగ సాయన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు, భరత్‌నగర్ సర్పంచ్ వెంకన్న, దేశాయిపల్లె రమేష్, మల్లేశం, రంగు అంజయ్య, సారంపల్లి రాజు, రంగు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుక

**సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థుల వేషధారణలు**

**వాస్తవం : హుస్నాబాద్ :**





తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఇందులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం శనివారం బోనాల పండుగ సంబరాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు. భావితరాలకు తెలంగాణ పండగల ప్రాముఖ్యతను స్పష్టంగా విద్యార్థుల వేషధారణలతో తెలియ జేశారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో చప్పుళ్లకు నృత్యం చేస్తూ సంస్కృతిని చాటి చెప్పారు. బాలికలు లంగా - ఓణీలు, చీరలు ధరించి తలపై అందంగా అలంకరించిన బోనం కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో పాటు పైన వెలిగించిన దీపాన్ని ఉంచి పట్టుకోగా, అమ్మవారి తమ్ముడిగా భావించే పోతరాజులుగా ప్రత్యేక వేషధారణతో అలంకరించుకున్నారు. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు, జానపద నృత్యాలతో పాఠశాల ప్రాంగణం ప్రతిధ్వనించిపోయింది. అనంతరం అమ్మవారి ఆగమనాన్ని సూచిస్తూ శివసత్తుల పూనకాలతో వేషధారణతో విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ... ఇలాంటి పండగలు స్కూల్ లో జరుపుకోవడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం తద్వారా వారి మనసుల్లో చిరస్థాయిగా నిలబడతాయన్నారు. అలాగే పండగల ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు తెలియజేసిన వారు అవుతారని చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా విద్యార్థులకు అందించడంలో మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, హెచ్ఎం, స్కూల్ ఇన్చార్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా 'నాన్న ఒక నిశ్శబ్ద సముద్రం' పుస్తకావిష్కరణ

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**



తన కుటుంబ సంతోషం కోసం చేసే త్యాగాలు, తన బాధలను చిరునవ్వుతో దాచుకుని, కుటుంబం కోసం నిరంతరం శ్రమించే నిత్య శ్రామికుడైన తండ్రి కష్టాన్ని వివరిస్తూ యువ రచయిత 'ఆకాష్ కేదార్' ద్వారా రూపొం దించబడిన పుస్తకం 'నాన్న ఒక నిశ్శబ్ద సముద్రం' పుస్తకాన్ని శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో తండ్రి పైన పిల్లలకు మరింత ప్రేమను పెంచుతూ చీకటిలో వెలుతురూ చూపే కాంతి రేఖగా ఈ పుస్త కం నిలుస్తుందని అన్నారు.నేటి యువత పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా యువ రచయిత ఆకాష్ కేదార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, కిషోర్ చారి, సమ్మయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

# మంథని అభివృద్ధిని అడ్డుకునేది బీజేపీ నాయకులే

**చిన్న కాళేశ్వరం పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ నేతల ఆరోపణ**
**రూ.169 కోట్లు విడుదల**
**50--60 వేల ఎకరాలకు సాగునీరు లక్ష్యం**



**వాస్తవం : కాటారం**

మంథని నియోజకవర్గ అభివృద్ధితో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య ఆరోపించారు. కాటారం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ నాయకులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు పనులను అడ్డుకోవడంతో పాటు చిన్న, సన్నకారు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొంత మందితో కలిసి పనులకు ఆటంకాలు కల్పించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పైప్‌లైన్ కేటాయింపుల విషయంలో అధికారులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి కాటారం డివిజన్‌లోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఇటీవల చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.169 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు దూరదృష్టితో 50 వేల నుంచి 60 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రాజెక్టు పనులు పూర్తయ్యేందుకు ప్రభుత్వ అధికారులు, రైతులు, భూనిర్వాసిత రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి అంగజాల అశోక్, కాటారం మండల ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్‌రెడ్డి, కాటారం మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు తెప్పల దేవేందర్‌రెడ్డి, ఆత్మకూరి కుమార్‌యాదవ్, బద్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలే లక్ష్యంగా.. సొంత నిధులతో అభివృద్ధి పనులు

**నల్లూరి హైట్స్‌లో 200 మీటర్ల సీసీ రోడ్డు ప్రారంభం.. మొక్కలు నాటిన శశిధర్ రెడ్డి దంపతులు**
**ప్రజా సేవలో శశిధర్ రెడ్డి ముందడుగు**
**అభినందనీయం : కాటా శ్రీనివాస్ గౌడ్**





**వాస్తవం : అమీన్ పూర్**

ప్రజా అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి సేవలను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని నల్లూరి హైట్స్‌లో శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన సుమారు 200 మీటర్ల సీసీ రోడ్డును కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశాన్ని ఇచ్చారు. అభివృద్ధి పనులతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లూరి హైట్స్ కాలనీ వాసులు కాటా శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో శశిధర్ రెడ్డి ముందుండటం అభినందనీయమన్నారు. ప్రజల కు అవసరమైన మౌలిక వసతుల కోసం సొంత నిధులను వెచ్చిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమన్నారు. ఒకవైపు రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పిస్తూ, మరోవైపు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం మంచి ఆలోచన అన్నారు. పదవులు, రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా శశిధర్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భగవంతుడు ఆయన్ను ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా వాటిని గుర్తించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నిధులతో పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరించడంతో పాటు, అత్యవసరమైన చోట తన సొంత నిధులతో పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు పచ్చదనం పెంచేందుకు కూడా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నల్లూరి హైట్స్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మొక్కలు నాటడం ద్వారా కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశామని చెప్పారు. కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారం, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపడతానని శశిధర్ రెడ్డి తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ తనపై మరింత బాధ్యతను పెంచుతోందన్నారు. తమ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి సొంత నిధులు వెచ్చించడంతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన శశిధర్ రెడ్డి, లావణ్య శశిధర్ రెడ్డి దంపతులకు నల్లూరి హైట్స్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు
# ప్రతిపక్షాల పోరాటమే

**బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



**వాస్తవం : హుస్నాబాద్ :**

హుస్నాబాద్ మండలం కూచన పల్లి గ్రామంలో గల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని పలుమార్లు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఇటీవల బ్రిడ్జి నిర్మాణాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలంలో వాగులోకి తాళ్ళచెరువు నీళ్లు రావడంతో వ్యవసాయ పనుల కోసం రైతు లు వాగు అవతల వైపు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండేదని, కూ చన పల్లి గ్రామం నుండి మాలపల్లి గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 3 కోట్లు నిధులు కేటాయించి రైతుల ఇబ్బందులు తీర్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎల్లమ్మ చెరువు మత్తడిపై ఉన్న అంకూస్ గండిపై బ్రిడ్జ్ నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి కూడా నిధులు మంజూరు చేస్తే కూచన పల్లి నుండి హుస్నాబాద్‌కు రావడానికి ప్రజలకు, రైతులకు మార్గం సుగమం అవుతుందన్నారు.

# మాజీ సర్పంచులకు పింఛన్ మంజూరు చేయాలి



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

తెలంగాణ మాజీ సర్పంచ్ల సంక్షేమ సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మిరియాల్ కార్ శ్రీనివాస్ మాజీ సర్పంచులకు వెంటనే పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్లు చేశారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావే శంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు మాజీ సర్పంచ్ల సమస్యలు పరిష్కరించాలని వారి నీ వెంటనే గుర్తించి ఫించన్ మంజూరు చేయాలని మిరియల్ కార్ శ్రీనివాస్ అన్నారు.

# బస్ పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**డిపో మేనేజర్ వెంకన్న**

**వాస్తవం : హుస్నాబాద్ :**

ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులు బస్ పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ వెంకన్న విద్యార్థులకు సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ విద్యార్థుల సౌకర్యార్థం స్పెషల్ బస్సు సర్వీస్‌తో పాటు హుస్నాబాద్– జనగాం రూట్ లో నడిచే సాధారణ ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా కళాశాలల మీదుగా వెళుతున్న విషయాన్ని గుర్తు చేశారు. హుస్నాబాద్ డిపో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగానే బస్సు సర్వీసులను నడిపించడం జరుగుతుందని, అలాగే విద్యార్థుల రవాణా అవసరాలను మరింత స్పష్టంగా తెలుసుకునేందుకు మరోసారి సర్వే నిర్వహించి విద్యార్థుల నుంచి వచ్చే స్పందన, బస్సు పాస్ వినియోగం, ప్రయాణ అవసరాలను బట్టి అనుగుణంగా బస్సు సర్వీసులను పునః సమీక్షించి నడపడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బస్ పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.

# మల్టిపర్పస్ వర్కర్ల పట్ల వివక్ష తగదు

**బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి బోయిని బాబు**

**వాస్తవం : చిగురుమామిడి:**

అధికారం మారింది పాలకులు మారారు కానీ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పంచాయతీ పారిశ్యుద్ధ కార్మికుల విధుల కేటాయింపులో కుల వివక్ష రూపం మాత్రం మారలేదని బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ బోయిని బాబు అన్నారు.శుక్రవారం చిగురుమామిడిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బోయిని బాబు మాట్లాడుతూ సుందరగిరి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల విధుల కేటాయింపులో చోటుచేసుకున్న కుల వివక్ష అసమానతలను మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకు పోయినా బాధ్యులైన పంచాయతీ కార్యదర్శి,సర్పంచులను విచారించకపో వడంపై దళిత సంఘాలు,బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి నేత బోయిని బాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. చిగురు మామిడి ఎంపీడిఓను మ్యానేజ్ చేస్తు బిల్ కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నట్టు గ్రామస్తుల నుండి ఆరోపణలు వినిపి స్తున్నా అధికారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు.గ్రామ పంచాయతీ విధులలో సమాన గ్రేడ్, సమాన వేతనం పొందుతున్న మల్టీ పర్పస్ వర్కర్లలో ఉన్నత విద్యార్హతలు కలిగిన దళిత సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే పాకి పనులు పారిశ్యుద్ధ పనులకే పరిమితం చేస్తున్నారని అన్నారు. నియమావళి ప్రకారం గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తించే దుకు పంచాయతీ కార్యదర్శి,బిల్ కలెక్టర్ అందుబాటులో ఉన్నప్పటికి ఇతర సామాజిక వర్గానికి చెందిన ఒక పారిశ్యుద్ధ కార్మికుడికి ప్రత్యేకంగా బిల్ కలెక్టర్ బాధ్యతలు అప్పగించి గ్రామ పంచాయతీ కార్యాల యంలో కార్యదర్శి పక్కన కుర్చీ వేసి కూర్చోబెట్టడం వెనుక ఉన్న అసలు మర్మమేంటని ప్రశ్నించారు. చదువుకున్న దళిత సామాజిక వర్గానికి చెందిన కార్మి కులతో పాకి పనులు చేయాలని చేతిలో గంప,చీపురు ఇచ్చి రోడ్లపైకి పంపడం, ఇతరులకు కార్యాలయంలో కుర్చీలు కట్టబెట్టడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును



కాలరాయడమేనని స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ఈ వివక్ష గురించి సంబంధిత పై అధికారులకు తెలియజేసినా మండలధికారులు విచా రణ జరుపడం లేదన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉంటూ కుల వివక్షను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అధి కారులపై తక్షణమే చర్యలు తీసుకో వాలని,విద్యార్హతల ఆధారంగా విధుల కేటాయింపులో పారదర్శకత పాటిం చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈ కుల వివక్షను పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ఈ ఆటో ప్లాన్‌ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆపాలి




**టీ.శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్ బాబు**

**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఆటో డ్రైవర్ల జీవితాన్ని ఆగం చేసే ఆర్టీసీ ఈ ఆటో ప్లాన్‌ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని , రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిన ట్రాన్స్పోర్ట్ కార్మికుల వెల్ఫేర్ బోర్డు వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వమే ప్రైవేట్ యాప్లా స్థానంలో ఒక యాప్ తీసుకుని రావాలని, ఆటోమీటర్ రేట్లు పెంచాలని ఏఐఆర్టి డబ్ల్యుఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. అజయ్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఏ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అమీర్పేట మైత్రివనం సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ నాయకులు టి.సాయి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ “ఫస్ట్ మైల్ టు లాస్ట్ కనెక్టివిటీ పేరుతో ఆర్టీసీలో రాష్ట్ర ప్రభుత్వం “ఆర్టిసి ఈ ఆటో ప్లాన్ తెస్తున్నట్లు , ఇందుకొరకు ఎలక్ట్రికల్ ఆటో వెహికల్స్ కొనుగోలు కొరకు మ్యానుఫ్యాక్చర్ కంపెనీలతో ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంప్రదింపులు జరుగుతున్నట్టు పేపర్లలో న్యూస్ వస్తుందని, ఆటో డ్రైవర్ల జీవితాలు ఇప్పటికే ఫ్రీ బస్ స్కీము ,బైక్ రెడ్స్ వలన తీవ్రంగా నష్టపోయి, ఈఎంఐ లు కట్టలేని పరిస్థితిలో, కుటుంబాలు గడువని పరిస్థితిలో అప్పుల పాలు అవుతుంటే వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఈ విధంగా వారిని మరింత నష్టపరిచే ఈ ఆర్టీసీ ఈ ఆటో ప్లాన్ని తీసుకురావడం అన్యాయం అని తక్షణం ఈ స్కీమ్‌ని ఆపాలని , ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రేడ్ యూనియన్లతో ఆటో యూనియన్లతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 22 లోపు ఈ డిమాండ్స్ విషయంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆటో యూనియన్ , ట్రేడ్ యూనియన్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 23 అర్ధరాత్రి నుండి రాష్ట్ర మంతా నిరవదిక సమ్మె నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. మాట్లాడుతూ సాయి శేషగిరి రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రాష్ట్రంలోని సమస్యలు ఎదుర్కొంటున్నారని అనేక ప్రాంతాలలో ఆటో అడ్డాలో కు పర్మిషన్లు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ,వైస్ ప్రెసిడెంట్ అశోక్ లు కూడా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిటీ జాయింట్ సెక్రెటరీ మోయిన్, నాయకులు రమేష్, సురేష్, నాని, ఏసు రాకేష్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ఎస్సైగా ఎన్. రమేష్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఎన్. రమేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. చట్టవ్యతిరేక కార్యక లా పాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ సమ న్వయంతో పని చేస్తూ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తానని ఎస్సై ఎన్. రమేష్ గౌడ్ తెలిపారు.

# బస్సు డ్రైవర్‌కు ఫిట్స్.. తప్పిన పెను ప్రమాదం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

కామారెడ్డి నుంచి సిరిసిల్లకు వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు గొల్లపల్లి వద్ద అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డుకు పక్కన సురక్షితంగా నిలిపివేశారు. అనంతరం ప్రయాణికులను బస్సు నుంచి కిందికి దించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.డ్రైవర్ చక్రవాణికి ఫిట్స్ రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సును సురక్షితంగా నిలిపివేయడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.అనంతరం డ్రైవర్ చక్రవాణిని ఎల్లారెడ్డిపేటలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

# ఆర్యవైశ్య రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా కాపర్తి సాగర్

**వాస్తవం : హుస్నాబాద్ :**



ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన కాపర్తి సాగర్ నియామకం జరిగింది. కాగా ఈ నియామకాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు ఎస్. అనిల్ శనివారం ప్రకటించారు. రాష్ట్ర పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణకు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్‌కు,కార్యదర్శి అయిత రత్నాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అ ధ్యక్షులు తణుకు ఆంజనేయులుకు ఈ సందర్భంగా సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. నియామకాన్ని పురస్కరించుకొని సాగర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమం, సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం పెంపుకు కృషి చేస్తానని తెలిపారు. కాపర్తి సాగర్ నియామకం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, హుస్నాబాద్ పట్టణ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

# డిజిటల్ పేమెంట్స్‌పై పరోక్ష బాదుడే

- ●చార్జీలు విధించేలా లోక్‌సభలో బిల్లుకు ఆమోద ముద్ర
- ●ఫ్రీ లావాదేవీలను ఎత్తేయడంపై దేశవ్యాప్తంగా నిరసన
- ●కస్టమర్లపై భారం పడబోదంటూ తాజాగా కేంద్రం ప్రకటన
- ●వ్యాపారులపై మాత్రం కొంత చార్జీ అంటూ వివరణ
- ●వ్యాపారులు తమ నుంచే వసూలు చేస్తారంటున్న జనం
- ●యూపీఐ పేమెంట్లపై అదనపు భారం లేదు : ఫోన్‌పే




తొలుత డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహిస్తూ యావత్తూ ప్రజానీకానికి అలవాటు చేసిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు చార్జీల బాదుడుకు తెరతీసింది. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, భీమ్ తదితర యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను విధిస్తూ రూపొందించిన బిల్లుకు గురువారం లోక్‌సభ గుట్టుచప్పుడు కాకుండా ఆమోదం తెలిపింది. తద్వారా యూపీఐ పేమెంట్స్, రూపే డెబిట్ కార్డు పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేసుకొనే అధికారం బ్యాంకులకు, పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్లకు (పీఎస్పీ) ఇస్తూ కేంద్రం తలుపులు బార్లా తెరిచింది. అయితే, కేంద్రం నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో నష్టనివారణ చర్యలకు దిగిన కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. వ్యక్తుల మధ్య జరిగే (పీ2పీ) యూపీఐ లావాదేవీలన్నీ యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని తెలిపింది. అయితే, వ్యాపారులకు సంబంధించిన లావాదేవీలపైనే నామమాత్రపు ఎండీఆర్ ఉంటుందని తెలిపింది.

**హైదరాబాద్, ఆగస్టు 8 :**

తొలుత డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహిస్తూ యావత్తూ ప్రజానీకానికి అలవాటు చేసిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు చార్జీల బాదుడుకు తెరతీసింది. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, భీమ్ తదితర యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)?ఇను విధిస్తూ రూపొందించిన బిల్లుకు గురువారం లోక్‌సభ గుట్టుచప్పుడు కాకుండా ఆమోదం తెలిపింది. తద్వారా యూపీఐ పేమెంట్స్, రూపే డెబిట్ కార్డు పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేసుకొనే అధికారం బ్యాంకులకు, పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్లకు (పీఎస్పీ) ఇస్తూ కేంద్రం తలుపులు బార్లా తెరిచింది. అయితే, కేంద్రం నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో నష్టనివారణ చర్యలకు దిగిన కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. వ్యక్తుల మధ్య జరిగే (పీ2పీ) యూపీఐ లావాదేవీలన్నీ యథావిధిగా ఉచితంగానే కొనసాగు తాయని తెలిపింది. అయితే, వ్యాపారు లకు సంబంధించిన లావాదేవీలపైనే నామమాత్రపు ఎండీఆర్ ఉంటుందని తెలిపింది. డెబిట్, క్రెడిట్ కార్డుల ఎండీఆర్ కంటే ఈ చార్జీ తక్కువగా ఉంటుందని తెలిపింది. కాగా కేంద్రం ప్రకటనపై ప్రజలు భగ్గుమంటున్నారు. అంతిమంగా వ్యాపారులు కూడా తమ నుంచే ఈ చార్జీని వసూలు చేస్తారని లబోదిబోమంటున్నారు.? కేంద్రం ఇచ్చిన తాజా వివరణ ప్రకారం.. పీ2పీ ట్రాన్సాక్షన్లపై ఛార్జీలు లేకపోయినప్పటికీ, పీ2ఎం (పర్సన్ టూ మర్చెంట్) ట్రాన్సాక్షన్లపై చార్జీలు ఉండనున్నట్టు తెలుస్తోంది. అయితే, ఎంత మేరకు ఈ ఎండీఆర్ చార్జీలు విధిస్తారన్న దానిపై కేంద్రం ఇప్పటికైతే స్పష్టమైన ప్రకటన చేయలేదు. అయితే, ఎం2సీ లావాదే వీలపై విధించే యూపీఐ ఎండీఆర్.. డెబిట్, క్రెడిట్ కార్డుల ఎండీఆర్ కంటే తక్కువగా ఉంటుందని కేంద్రం పేర్కొ న్నది. ప్రస్తుతం డెబిట్, క్రెడిట్ కార్డుల ఎండీఆర్ కనిష్ఠంగా 0.4 నుంచి గరిష్ఠం గా 2 శాతం వరకు ఉన్నది. దీన్నిబట్టి.. రూ. 2 వేలకు మించిన లావాదేవీలపై 0.3 శాతం నుంచి 0.5-0.8 శాతం వరకు యూపీఐ ఎండీఆర్‌ను విధించే అవకాశం ఉన్నదని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఓ కస్టమర్ రూ.2 వేల విలువైన వస్తువు ధరను రూపే డెబిట్ కార్డు లేదా యూపీఐ యాప్ ద్వారా రుసుం చెల్లించాడను కొందాం. జీరో ఎండీఆర్ పాలసీ రద్దు కాబోతున్న నేపథ్యంలో.. కస్టమర్ పేమెంట్‌ను ప్రాసెస్ చేసినందుకు బ్యాంకులు, పీఎస్పీలు వ్యాపారుల దగ్గర ఇకపై చార్జీలను వసూలు చేస్తాయి. దీనివల్ల వ్యాపారి ఖాతాలో రూ. 2 వేల కంటే తక్కువ జమవుతుంది. దీంతో తాను నష్టపోయే సదరు చార్జీ మొత్తాన్ని వ్యాపారులు.. కస్టమర్ దగ్గరే వసూలు చేసే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. లోక్‌సభలో కొత్త పన్ను సవరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో యూపీఐ లావాదేవీలపై చార్జీలు విధిస్తారనే ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ క్రమంలో ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ స్పందిస్తూ, యూపీఐ లావాదేవీలు వినియోగదారులకు యథా విధిగా ఉచితంగానే కొనసాగుతాయని, వారు ఎటువంటి అదనపు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శనివారం ఆయన 'ఎక్స్? వేదికగా 'యూపీఐ సేవలు భారతీయ వినియోగదారులకు ఎల్లప్పుడూ ఉచిత్ంణ అని పేర్కొన్నారు.

## సింగరేణి అర్జీ-1 నూతన పిఓకు స్కౌట్స్ అండ్ రోవర్స్ సన్మానం



**వాస్తవం : గోదావరిఖని, ఆగస్ట్ 8:**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో నూతనంగా భాద్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతిని శనివారం స్కౌట్స్ అండ్ రోవర్స్ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారులు నాగుల వేణు , శ్రవణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొని నూతన పర్సనల్ మేనేజర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్స్ కుందూరు బుచ్చయ్య, దొడ్డి కుమార్, గుంటి కుమార్, అంజయ్య, సతీష్ తదితరులు పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## గోపాలరావుపేట శ్రీ ప్రగతి పాఠశాలలో

# ఘనంగా బోనాలు పండుగ

**వాస్తవం : స్టేట్ కల్చరల్ బ్యూరో :**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ పండుగ బోనాలను గోపాలరావుపేట్‌లోని శ్రీ ప్రగతి పాఠశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ అన్నదానం రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ శోభను మరింత పెంచారు అలాగే బోనాల పండుగ విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను, తెలంగాణ సంస్కృ తిలో వాటి స్థానాన్ని వివరిస్తూ ఉపన్యాసాలు మరియు విద్యార్థులు ప్రదర్శించిన బోనాల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయని ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల అమ్మవార్ల వేషధారణ,సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య





ప్రదర్శనలు, పోతురాజుల విన్యాసాలు, బోనాలు వేపాకులతో చేసే నృత్యాలు, సాంప్రదాయ పద్ధతిలో , భక్తి శ్రద్ధలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆషాడమాస బోనాల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనతో పాటు వాటిని పరిరక్షించాలనే భావనను పెంపొందించే విధంగా విద్యార్థులు ఉపన్యాసాలు బోనాల పాటల నృత్యాలను డాన్స్ మాస్టర్ మిలీనియం శ్రీనివాస్ ఽ స్వాతి కలిసి తక్కువ సమయంలో పిల్లలకు చక్కగా బోనాల పాటలకు నృత్యాలను నేర్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బేతి భూమయ్య , కచ్చు రాజు, అట్ల శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనస్విని,ఇంచార్జి వి,వి రమణ మరియు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రావుల యాకయ్య కుటుంబానికి అండగా ఉంటా

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వాస్తవం హనుమకొండ, ఆగస్టు 8:**

సంగెం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రిటైర్డ్ ఎంప్లాయ్ రావుల యాకయ్య కుటుంబాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించారు. రావుల యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని యాకయ్య కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇండ్ల రవికుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కందగట్ల నరహరి, గ్రామ ఉపసర్పంచ్ ఆగపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రియేటివ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో బోనాల సంబరాలు

**వాస్తవం : స్టేట్ కల్చరల్ బ్యూరో**

కరీంనగర్‌లోని క్రియేటివ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనుబంధ సంస్థలో తెలంగాణ బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు ఉట్టిపడేలా ఈ బోనాల వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన మహిళలు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బోనాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ పల్లె సంస్కృతి, ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలంతా ఒకే చోట చేరి, ఎంతో ఉత్సాహంగా మరియు భక్తిశ్రద్ధలతో బోనాల జాతర వేడుకలను జరుపుకున్నారు. దీంతో ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా క్రియేటివ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ డైరెక్టర్ లాస్య మేడమ్ మాట్లాడుతూ, మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల జాతర వేడుకలను విద్యార్థులతో కలిసి ఒకే చోట, ఇంత ఆనందంగా జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉంది. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరా లకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థులంతా కలిసి ఒక కుటుంబంలా ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని అన్నా రు. విద్యార్థులు



కూడా ఈ బోనాల వేడుకలను ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తులు, బోనాలు, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే కార్యక్రమాలతో ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణ మంతా సందడిగా మారింది.

## మార్గదర్శి స్కూల్‌లో ఘనంగా బోనాల మహోత్సవం



**వాస్తవం : గోదావరిఖని, ఆగస్ట్ 8:**

ఆషాఢ మాస బోనాల మహోత్సవాన్ని శనివారం గోదావరిఖని 5 ఇంక్లైన్ ఏరియాలోని మార్గదర్శి స్కూల్లో పాఠశాల ప్రిన్సిపల్ లక్కాకుల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలతో హాజరై ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసేలా బోనాల వేడుకలను నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ మహోత్సవం సింగరేణి స్టేడియం మూలమలుపు దుర్గా మాత ఆలయం వరకు కొనసాగింది.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక సమీక్షా సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

**వాస్తవం , గోదావరిఖని, ఆగస్టు, 08.**

హైదరాబాద్, డా, బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్గ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన నూతన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు,




తాగునీరు, డ్రైనేజీ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అవసరాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రాధాన్యతా పనులపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమావేశంలో వివరించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే వెంట రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అధికారులు పాల్గొన్నారు.